

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,8 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## కూటమి ప్రభుత్వాన్ని
# ఆశీర్వదించండి

**- సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మానవత్వంతో పని చేసే కూటమి ప్రభుత్వంను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని. జరిగిన మేలును పదిమందికి చెప్పాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రిసహాయ నిధిని పునరుద్ధరించా రన్నారు. ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధిగా 53 మందికి రూ22లక్షల చెక్కులను అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకువైద్యాన్ని పూర్తిగాదూరం చేశాడన్నారు . పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తిజగన్అని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే ఏడాది కాలంలో 6 కోట్లు50 లక్షలు వరకు అందించమన్నారు. వారం వారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి వర్గాలు

- తరువాయి 2లో..

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**- మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను 8వ తేదీ సోమవారం మండల, డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే,ఇంటినుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితితదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థవల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## నార్నిమెరక సొసైటీ కార్యదర్శి చవాకుల శ్రీనివాస్ సస్పెన్షన్

**- రూ.45 లక్షలు నిధులు దుర్వినియోగం ఆరోపణలే కారణం**



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలోని నార్నిమెరక సొసైటీ కార్యదర్శిగా పనిచేస్తున్న చవాకుల శ్రీనివాస్‌రూ. 46. 73లక్షలు మేరనిధులను దుర్విని యోగం చేసినట్లు అధికారులు తేల్చినట్లు సొసైటీ చైర్మన్ దేగల సత్తికొండ తెలిపారు. దీనిలో రూ. 35 లక్షలు ఇప్పటికే కార్యదర్శి నుండి రికవరీ చేసినట్లు మిగిలిన 11లక్షల 32వేల రూపాయిలను కూడా రికవరీ చేయడం జరుగుతుందని,భీమవరం డిఆర్‌ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కార్యదర్శి చవాకుల శ్రీనివాసులు విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇంకా విచారణ కొనసాగుతుందని, రైతులెవరు అధైర్య పడవలసిన అవసరం లేదని,సొసైటీని తిరిగి అభివృద్ధి పథంలో నడిపేందుకు రైతులకు సేవలందించేందుకు నూతన త్రిసభ్య

- తరువాయి 2లో..



- మిగతా 2 లో..

## రాష్ట్ర వైసిపి ఆక్వా కల్చర్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రఘురాం

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :

## యూరియా కొరత లేకుండా తీసుకున్న చర్యలు అభినందనీయం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు
- ఎరువులు కొరత లేని జిల్లాల్లో తొలి స్థానంలో పశ్చిమగోదావరి జిల్లా



**భీమవరం,మేజర్‌న్యూస్ :** గత బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎరువుల లభ్యతపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు పశ్చిమగోదావరి జిల్లాలో ఎరువులు కొరత లేకుండా ముందస్తుగా తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని అభినందించారు. తొలుత ముఖ్యమంత్రి ఐవిఆర్ఎస్ ద్వారా సమీకరించిన సమాచారాన్ని జిల్లాల వారీగా ప్రస్తావిస్తూ మీ జిల్లాలో యూరియా లభ్యం అవుతుందా? అనే ప్రశ్నకు పశ్చిమగోదావరి జిల్లాలో 82 శాతం రైతులు అవును అని,యూరియా తగినంతగా సకాలంలో

- తరువాయి 2లో..


## ఎరువుల దుకాణాలపై విజిలెన్సు అధికారుల దాడులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి, మండల పరిధి నెక్కలం గొల్లగూడెంలో వున్న ఎరువుల దుకాణాలపై విజిలెన్సు అధికారులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలలో నెక్కలం గొల్లగూడెం హనుమాన్ ఏజెన్సీలో రూ. 2. 75 లక్షల విలువైన12. 65 టన్నుల కాంప్లెక్స్, సూపర్ ఎరువుల నిలవల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ తనిఖీలలోవిజిలెన్సు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు వ్యత్యాసము గుర్తించి,వాటిని సీజ్ చేసి, షాపు యజమాని పై నిత్యావసరాల చట్టం 1955 ప్రకారం 6(ఎ) కేసులు నమోదు చేశారు. 'వో 'ఫారం లేనందున రూ. 1,17,810 విలువ కలిగిన 3. 850 టన్నుల ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసారు.

- తరువాయి 2లో..

## గవరవరం పంచాయతీ ఎన్నిక కోసం టవర్ ఎక్కిన జన సైనికుడు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రామంలో గడిచిన నాలుగు సంవత్సరల కాలంలో ఏటువంటి అభివృద్ధికి నోచుకో పోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన జనసైనికుడు మిర్యాల బాబురావు టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొయ్యలగూడెం మండలం గౌరవరం గ్రామపంచాయతీ పరిధిలోఉంటున్నటువంటి మిరియాల బాబురావు వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్ గా కుటుంబ జీవనాన్ని సాగిస్తున్నాడు. గత ప్రభుత్వ హయాంలో ఊరిలో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తుల దురుద్దేశంతో గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా కోర్టు నుండి' స్టే'ను తీసుకువచ్చారని మనస్తాపం

- తరువాయి 2లో..

# దమ్ముంటే అవినీతి చేశానని నిరూపించాలి

### మాజీ మంత్రి కారుమూరికి ఎమ్మెల్యే రాధాకృష్ణ సవాల్



**తణుకు,మేజర్‌న్యూస్** :ఏడాది కాలంలోనే రూ. 1200 కోట్లు అవినీతి జరిగిపోయిందని చెబుతున్న మాజీ మంత్రి కారుమూరి ఇందులో కనీసం రూ.12 అవినీతి జరిగిందని దమ్ముంటే నిరూపించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సవాల్ విసిరారు. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు ఆదివారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో కారుమూరి చేసిన అవినీతిని తణుకు నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదని అన్నారు. గాలి కబుర్లు పోగుచేసి బుడదజల్లాలని ప్రయత్నిస్తే ఖబర్దార్ కారుమూరి అంటూ మండిపడ్డారు. గత ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన అవినీతి అంతా రికార్డెడ్‌గా ఉందన్నారు. కరోనా పేరు చెప్పి నియోజకవర్గంలో ఎంత దోచుకున్నావో అందరికీ తెలుసని అన్నారు. గోల్డ్ షాపులు, ఫ్యాక్టరీలు, ఆయిల్ డీలర్లు, రైస్ మిల్లర్లు ఇలా అందరి దగ్గర దోచుకున్న సంగతి ఇప్పటికి మర్చిపోలేదని అన్నారు. ఇప్పటికీ రైసు మిల్లర్లను వదలలేని పరిస్థితి ఉందని విమర్శించారు. మున్సిపాలిటీ, ప్రభుత్వాసుపత్రి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బందిని ఐదేళ్లపాటు సొంత అవసరాలకు ఇంట్లో వాడుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇంత అవినీతి చేసి ఇప్పుడు ఏదో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. పేకాట, బెట్టింగులు చేసే వాళ్లంతా నీ చుట్టూ తిరుగుతున్నారనే విషయం అందరికీ తెలుసని అన్నారు. వారానికోసారి వచ్చి నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. కారుమూరి నియోజకవర్గంలో చేసిన దుర్మార్గమైన పాపాలు ఇంకా ఉన్నాయని అన్నారు. దోపిడీ చేయడానికి పనికిరాని భూములన్నీ ఇళ్ల స్థలాల కోసం కొనిపించారని విమర్శించారు. కారుమూరి నటన చాతుర్యానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. ఎక్కడెక్కడ గనులను దోచేశారో అన్ని రికార్డెడ్ గా ఉన్నాయని అన్నారు. నేనెంత అవినీతి చేశానో... నువ్వెంత అవినీతి చేసావో వస్తే కూర్చుని తేల్చుకుందామని సవాల్ విసిరారు.

## గవరవరం పంచాయతీ ఎన్నిక కోసం టవర్ ఎక్కిన జన సైనికుడు

**మొదటిపేజి తరువాయి**

చెంది సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. గత 2013 నుండి నేటి వరకు గ్రామంలో ఎన్నికలు వాయిదా పడుతూనే వచ్చాయని ఆయన తెలిపారు.అభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలు నిర్వహించకపోవడంతో వెనుకబడి పోయిందని ఆవేదనతో సెల్ టవర్ ఎక్కి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. బాబురావు సెల్‌టవర్ ఎక్కిహల్ చల్ చేయడంతో గ్రామంలో ఆందోళన వాతావరణం కొనసాగింది బాబురావు మాట్లాడుతూ జనవరిలో జరగబోయే పంచాయతీ ఎన్నికలు స్టేట్‌లో మొత్తం అన్ని గ్రామ పంచాయతీ లలో జరుగుతాయని ఒక గవరవరం గ్రామపంచాయతీలో జరగకపోవడం తనను ఎంతగానో కృంగదీసిందని మనస్థాపం చెంది తన నిరసనను తెలియజేస్తున్నానని అన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడితో మాట్లాడే కిందకి దిగేలా చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు జరిపి అనంతరం గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఛండీహెూమంలో పాల్గొన్న భక్తులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం ఉదయం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహెూమం నిర్వహించారు.

## 8వ తేదీన కాకినాడలో యధావిధిగా పీజీఆర్‌ఎస్ కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్‌ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 8వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్. వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

### అమ్మ సీతమ్మ సేవా సమితి ఆర్థిక సహాయం అందజేత

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం గ్రామానికి చెందిన పూరి సరస్వతి షుగర్ వ్యాధితో నడవలేని స్థితిలో తీవ్రంగా బాధపడడం, ఆర్థిక లేమితో కొట్టుమిట్టలాడడం తన భర్త జనసరి కూలీగా పని చేస్తూ వైద్యం చేయించలేని పరిస్థితిలో ఉన్న అమ్మ సీతమ్మ సేవా సంస్థ సభ్యులను హార్దిక సహకార కోరగా ఆదివారం సంస్థ సభ్యులు సానబోయిన బాలాజీ ఆధ్వర్యంలో వారు గృహం వద్దకు వెళ్లి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం చింతరావ్ యాదవ్, సానబోయిన బుజ్జి, శ్రీకాంత్, రామకృష్ణ, మోటూరు శీను, పితాని శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసిపి ఆక్వా కల్చర్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రఘురాం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్న వడ్డీ రఘురాం నాయుడును రాష్ట్ర ఆక్వా కల్చర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. గత ప్రభుత్వ హాయంలో అప్పడా వైస్ చైర్మన్‌గా రైతులకు అనేక సేవలు అందించిన వడ్డీ రఘురాంని నియామకం చేసినట్లు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. అధిష్టానం పిలుపుమేరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులకు కార్యకర్తలకు బాసటగా నిలిచిన వడ్డీ రఘురాంని ఆక్వా కల్చర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రస్తుత రాష్ట్రంలో ఆక్వా రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టవలసిన కార్యాచరణను త్వరలో తెలియజేస్తానని చెప్పారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**మొదటిపేజి తరువాయి**

వైద్య ఖర్చులకు సీఎంఆర్‌ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తుచేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి పడవేసేవారని ఆపార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా తీసుకున్న చర్యలు అభినందనీయం

**మొదటిపేజి తరువాయి**

అందిందా? అనే ప్రశ్నకు 78శాతం అసలు యూరియా దొరకలేదు? అనే ప్రశ్నకు కేవలం 3.5 శాతం సమాధాన రావడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎరువులు కొరతను అధికమించడానికి పశ్చిమగోదావరి జిల్లాలో తీసుకున్న చర్యలను వివరించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో ఎరువులు కొరతను అధిగమించడానికి తీసుకున్న ముందస్తు చర్యలను వివరిస్తూ వ్యవసాయ శాఖ ద్వారా అంచనాలను రూపొందించడం జరిగిందని,ఖరీఫ్ సీజన్లో సుమారు ఎంత మేరకు పంట సాగు చేయడం జరుగుతుంది,

ఎంత ఎరువులు అవసరం అవుతాయి,గత సంవత్సరాల్లో ఎంత ఎరువుల వినియోగం జరిగింది, తదితర అంశాలను క్రోడీకరించి ముందస్తుగా ఎరువుల అంచనాలను సిద్ధం చేసుకుని ఇండెంట్ ను పంపడం జరిగిందని,దీని కారణంగా నేడు పశ్చిమగోదావరి జిల్లాలో ఎరువులు కొరతను నూరు శాతం అధిగమించడం జరిగిందని తెలిపారు.

## నార్నిమెరక సొసైటీ కార్యదర్శి చవాకుల శ్రీనివాస్ సస్పెన్షన్

**మొదటిపేజి తరువాయి**

కమిటీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పూరిళ్ల మాణిక్యాలరావు,ఏడిద నారాయణ రావులు, ఇన్చార్జి కార్యదర్శి పడాల వెంకట రమణ,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాలపై విజిలెన్సు అధికారుల దాడులు

**మొదటిపేజి తరువాయి**

ఈ తనికీలో విజిలెన్సు డీస్పీ సింగులూరి వెంకటేశ్వర రావు,విజిలెన్సు ఇన్స్పెక్టర్ పి.శివరామకృష్ణ,విజిలెన్సు ఎవో జి.మీరయ్య,విజిలెన్సు ఎస్ఐ సిహెచ్.రంజిత్ కుమార్,కే.నాగరాజు, కె.సీతారాము, మండల వ్యవసాయ శాఖాధికారిణి జె భవాని, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య విద్యార్థినుల సేవా కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు స్థానిక సాంబమూర్తి నగర్ 4వ వీధి నందు గల పార్క్‌లో స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని అన్నారు. ప్రతీ ఆదివారం మహిళా కళాశాల విద్యార్థినులు సమాజం కోసం సమయాన్ని కేటాయించి సేవలు చేయడం అభినందనీయం అని అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మన కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. బృందం చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొని పార్క్ నందు గల వ్యర్థాలను, పొడి చెత్తను శుభ్రపరచినట్లుగా ఆమె తెలిపారు. పబ్లిక్ పార్క్‌ల పరిసరాల పరిశుభ్రత విద్యార్థి దశ నుంచే అలవరచు కుంటున్న ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లను ఆమె అభినందించారు.

ప్రతీ ఒక్కరికీ తడి చెత్త, పొడి చెత్త హానికర వ్యర్థాలను గుర్తించి విభజన చేయడం మీద అవగాహన కలిగి ఉండాలని, అన్ని వ్యర్థాలను ఆహార పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల పశువులు వాటిని తిని ప్రమాదానికి గురౌతున్నాయి అని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.బి.టి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సెప్టెంబర్ 8న కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీ కోసం వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.


## వక్ఫ్ భూములు,ఆస్తులపై ఉన్న ఆక్రమణలు తొలగించడానికి కార్యాచరణ

– రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ అలీ




**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహ్మద్ అలీ శనివారం రాత్రి ఏలూరు కలెక్టరేట్‌లో వక్ఫ్ అస్తుల సంరక్షణ పై జిల్లాలోని ముతవల్లిలు, మసీదు పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ ఆస్తుల సంరక్షణ – వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి తగిన పర్యవేక్షణ ,నిరోధక చర్యలపై సమీక్షించారు. అక్రమ ఆక్రమణల తొలగింపు – వక్ఫ్ భూములు ,ఆస్తులపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని నిర్ణయించారు.ప్రధాన వక్ఫ్ ఆస్తుల అభివృద్ధి –వక్ఫ్ బోర్డుకు స్థిరమైన ఆదాయం లభించే విధంగా ప్రధాన వక్ఫ్ భూములను సమర్థవంతంగా వినియోగించు కోవడానికి వ్యూహాలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. నెలవారీ సమీక్షా సమావేశాలు – జి.ఓ. ఎమ్.ఎస్. నం. 18 ప్రకారం, ప్రతి నెలా సమీక్షా సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షించడం ,బాధ్యత వహించడాన్ని నిర్ధారించాలన్నారు. సెంట్రల్ పోర్టల్‌లో డేటా అప్లోడింగ్ – సెంట్రల్ పోర్టల్‌లో ఖచ్చితమైన డేటా వేగంగా అప్లోడ్ చేసి పారదర్శకత,సమర్థవంతమైన పర్యవేక్షణను నిర్ధారించాలనే సూచనలు చేశారు. దీర్ఘకాలిక సమస్యలు – వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన వివాదాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ చట్టం ప్రకారం అనేక వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్లకు రిక్విజిషన్లు జారీ చేసి, ఖాళీ భూములను వక్ఫ్ బోర్డుకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు వక్ఫ్ ఆస్తుల రక్షణ,అభివృద్ధి ,పర్యవేక్షణలో పూర్తి సహకారం అందిస్తామని,పై అంశాలపై తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

## భారీ వినాయకుని విగ్రహానికి పూజా కార్యక్రమాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జీవిమాల్ సెంటర్లో ఫ్రూట్స్ షాప్ నాని ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు హాజరై ట్రాలీపై ఉన్న భారీ వినాయకుని విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రూట్ షాప్ నాని ఆధ్వర్యంలో ఎస్ ఎం ఆర్ పెదబాబును ఘనంగా సన్మానించారు.వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో నగరంలో ఉన్న ఫ్రూట్స్ షాపు యజమానులు, అక్కడ ఉన్న వివిధ షాపుల యజమానులుపెద్ద సంఖ్యలో పాల్గొని కేరళ వాయిద్యాలు, డిజె సౌండ్స్‌తో డాన్సులు చేస్తూ స్వామివారిని సాగనంపారు.

# దళితులపై హత్యాయత్నం చేసిన వారిని తక్షణమే శిక్షించాలి

– దళిత బహుజన సీనియర్ నాయకులు నేతల రమేష్ బాబు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కైకలూరులో గణేష్ ఉత్సవ సందర్భంగా దాడిలో తీవ్రంగా గాయపడి ఏలూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధిత దళితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకలూరు మండలం దానగూడెం గ్రామానికి చెందిన దళితులపై కైకలూరుకు చెందిన ఆధిపత్య కులాలకు చెందిన తులసి శివ,తులసి పూర్ణ,కార్తీక్,బాబు,మెకానిక్ శివ,బాలు,పిచ్చుకల రాజేష్ తదితరులపై హత్యా ప్రయత్నం నమోదు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు కింద తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన సీనియర్ నాయకులు నేతలు రమేష్ బాబు జైభీమ్ సేన్ రాష్ట్ర అధ్యక్షులు గొల్ల నరేష్, బేతపూడి నవీన్ డిమాండ్ చేశారు.

కైకలూరులో జరిగిన దాడిని హత్య ప్రయత్నాన్ని పోలీసు వారు ఇరువర్గాల ఘర్షణగా చిత్రీకరించటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని పథకం ప్రకారం దళితులైన పైయెద్దు అజయ్ గొంతుపులి దినేష్ లపై హత్యా ప్రయత్నం చేస్తుండగా దీనిని అడ్డుకొనటానికి ప్రయత్నించిన ఇంటి రేఖ పైయెద్దు విజయలపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ ఎస్టీలపై దాడులు హత్యాకాండలు తీవ్రమయ్యాయని పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శిస్తూ రాష్ట్రంలో దళితులపై దాడులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పోలీసులు విఫలమయ్యారని వారు దుయ్యబట్టారు.

## దళితుల పై దాడి కేసులో నిందుతుల అరెస్టు - రిమాండ్

– విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి శ్రావణ్ కుమార్ వెల్లడి



**కైకలూరు,మేజర్ న్యూస్ :** కైకలూరు పట్టణ పరిధిలో శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జనాల ఊరేగింపు కార్యక్రమంలో కైకలూరు టౌన్‌లో శుక్రవారం రాత్రి గణేష్ నిమజ్జనంలో బండి హారన్ కొట్టడంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో దానగూడెంకి చెందిన 7గురు గాయాలు పాలయ్యారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశామని ఆదివారం పాత్రికేయుల సమావేశంలో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ తెలిపారు.నిందితులను రిమాండ్‌కు తరలించారు.

– నిందుతుల వివరాలు – తులసి శివ కుమార్ అలియస్ శివ బైపాస్ రోడ్డు,కైకలూరు,తోట కార్తికేయ కార్తీక్ గాంధీ బొమ్మ సెంటర్,కైకలూరు,తులసి పూర్ణచంద్ర రావు పూర్ణ బైపాస్ రోడ్డు, కైకలూరు,పోతుల నాగమణికంఠ బాలు,దానగూడెం రోడ్డు, కైకలూరు,పిచ్చుకల రాజేశ్, వైఎస్ఆర్ కాలనీ, కైకలూరు,తోట సంజయ్ భార్గవ్ బబ్బు గాంధీ బొమ్మ సెంటర్, కైకలూరు,కటికన జయ ప్రకాష్ దానగూడెం రోడ్డు, కైకలూరు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. అదే విధంగా ఈ కేసులో మిగిలిన ముద్దాయిలను, గొడవకు కారణమైన వారిని కూడా తదుపరి దర్యాప్తులో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ నందు కైకలూరు రూరల్ సిఐ, కైకలూరు టౌన్ సిఐ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 144 సెక్షన్ కైకలూరులో అమలులో ఉన్నందున కైకలూరు టౌన్‌లో శాంతి భద్రతలు రిత్యా గుంపులు గుంపులుగా ఉండరాదు. అని అదేవిధంగా బయట వ్యక్తులు ముందుస్తు అనుమతి లేకుండా కైకలూరు టౌన్ లో సభలు, ర్యాలీల సమావేశాలు నిర్వహించారాదని అని తెలిపారు.

## ఏనుగులు కుంట భూమిని కబ్జా కాకుండా కాపాడాలి : సిపిఎం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక రాణి నగర్ ఏనుగులు కుంట భూమిని కబ్జా కాకుండా కాపాడి ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఏలూరు నగర కమిటీ ధర్నా నిర్వహించింది. 38,40 డివిజన్ల మధ్యలో ఉన్న రెండు వేల గజాల స్థలంపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసేందుకు బోగస్ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని కాబట్టి భూమి సమస్యను పరిష్కరించాలని రెండు వార్డు ప్రజలు నినాదాలు చేశారు ఈ ధర్నా ఉద్దేశించి జిల్లా కార్యదర్శి ఎ.రవి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి ప్రసాద్ మాట్లాడుతూ నివాసాల మధ్య ఉన్న ఖరీదైన చెరువును పూడిక తర్వాత ప్రజా అవసర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టడంలో నిర్లక్ష్యం కారణంగా భూభకాసురులు భూమిని ఆక్రమించు కొనేందుకు ప్రయత్నాలు చేశారని చెప్పారు. జిల్లా కోర్టు తప్పుడు ఫిర్యాదును కొట్టివేసిందని ప్రజలకు అనుకూలంగా తీర్పునిచ్చిందని గుర్తు చేశారు కోర్టు తీర్పు వెలువడిన తర్వాత కాలయాపన చేయడం వల్ల నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు ఈ సమయాన్ని ఆసరాగా మార్చుకొని హైకోర్టులో కేసు వేసి స్టే ఆర్డర్ తెచ్చుకుని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ భూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు హైకోర్టులో న్యాయవాది ద్వారా స్టే ఆర్డర్ ను ఎత్తి వేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పంపన రవికుమార్ నాయకులు ఏ శ్యామల రాణి ఎం ఇస్సాకు జె గోపి అరుణ కుమారి మీసాల సత్యం ఏసుబాబు సుదర్శన్ నాగ మునికృష్ణ మంతెన వెంకటేశ్వరరావు దాసరి రంగారావు కనకం సత్యనారాయణ ఎస్ ప్రసాద్ చిలకలపూడి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సంస్కరణకు సాహితీ ఆయుధం జాషువా





– గుర్రం జాషువా జయంతోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం,మేజర్‌న్యూస్ :** సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఉషోదయ ఫౌండేషన్ (తిరుపతి) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులపాటు జరిగే గుర్రం జాషువా జయంతోత్సవాలను ఆదివారం శ్రీవిజ్ఞానవేదిక పర్యవేక్షణలో భీమవరం జిల్లా శాఖ గ్రంథాలయంలో గుర్రం జాషువా జయంతోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాహితీ నందనవనం భీమవరమని, ఎందరో కవులు, కళాకారులు క్రీడాకారులు విశిష్ట సేవలందించి భీమవరం ఖ్యాతిని దేశంలో యినుమడింప చేసారని, గుర్రం జాషువా రచనలు మానవతా విలువల్ పెంచేలా ఉంటాయన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, కలాన్ని ఆయుధంగా మలచుకొని కుల వివక్షపై కవితా స్త్రాలను సంధించిన మహావ్యక్తి గుర్రం జాషువా అని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు రచయిత దానశి ఉషారాణి, సీఈవో ఎం.రత్నం,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, రచయితలు కలిగొట్ల గోపాల శర్మ, దాయనా చంద్రజీ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా అని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సంఘ సంస్కరణే లక్ష్యంగా సాహిత్యాన్ని సృష్టించిన జాషువా తెలుగు సాహితీ లోకంలో దిగ్గజ వ్యక్తిగా నిలిచారని అన్నారు.

కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ అధికారి ఎస్ వెంకటేశ్వరరావు, శిరీష, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల పంపిణీ

– వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులను అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీపై ఆదివారం వ్యవసాయ శాఖ, సహకార, మార్క్ ఫెడ్ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతులకు ఎరువుల పంపిణీలో జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరత లేదని,ఈనెల 10,13 తేదీలలో మరో వెయ్యి టన్నుల యూరియా జిల్లాకు రానున్నదన్నారు.ఎరువుల పంపిణీ విషయంలో ఎటువంటి ఆందోళన చెందవద్దన్న విషయాన్నీ రైతులకు తెలియజేయాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో ఎరువులను పంపిణీ చేయవద్దన్నారు. జిల్లాకు చేరుకున్న ఎరువులు సొసైటీలకు వెంటనే చేర్చేలా చర్యలుతీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషాను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లా సహకార శాఖాధికారి ఆరిమిల్లి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లామేనేజర్ సిహెచ్.ప్రసాద్ గుప్త,వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు,మండల వ్యవసాయాధికారు లు, ప్రభుత్వులు పాల్గొన్నారు.

# ప్రార్ధనా స్థలంలో భార్యపై కత్తి దూసిన భర్త

– ఆసుపత్రికి తరలింపు – పోలీసుల అదుపులో నిందితుడు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణ శివారు ప్రాంతం జువ్వలపాలెంలో క్రైస్తవ ప్రార్ధనాలయంలో భార్యపై కత్తి దూసిన భర్త. అప్రమత్తమైన సహచరులు. పోలీసులకు సమాచారం ఇచ్చి,108కి ఫోన్ చేశారు.పోలీసులు రంగ ప్రవేశం చేసి నిందితుని అదుపులోకి తీసుకొని బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. జువ్వలపాలెంలో నివసిస్తున్న మర్రిపూడి సంగీత, లక్ష్మణ రావుకు ముగ్గురు పిల్లలు. కుటుంబ జీవనసరమై సంగీత దుబాయ్ వెళ్లి రెండు నెలల క్రితమే జువ్వలపాలెం వచ్చింది.భర్త లక్ష్మణరావు సంగీతతో తరచూ గొడవ పడుతూ ఉండడం అను మానించడంతో సమస్య పెద్దల వద్దకు వెళ్ళింది. 10 రోజుల క్రితం పెద్దలు ఇరువురికి నచ్చచెప్పి రాజీ చేశారు.మళ్లీ లక్ష్మణరావు గొడవ పడటంతో సంగీత శనివారం పట్టణ పోలీసులను ఆశ్రయించింది.అక్కడ పోలీసులు వారికి రాజీమార్గం సూచించారు.లక్ష్మణరావు తాపీ మేస్త్రిగా జీవనం గడుపుతున్నప్పటికిని ఆర్థిక ఇబ్బందులు తొలగకపోవడంతో రెండు లక్షల అప్పు చేసినట్లు సంగీత తెలియజేసింది. ఆదివారం ఉదయం ఆమె చర్చికి వెళ్లగా అక్కడకు వచ్చిన భర్త లక్ష్మణరావు పథకం ప్రకారం ఒక కత్తితో 5 సార్లు దాడి చేశాడు. ఒక్కసారిగా లక్ష్మణరావు చేసిన పనిని గమనించిన తోటి వారు పోలీసులకు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని హత్యాయత్నానికి గల కారణాలు సేకరిస్తున్నారు. భార్య పై అనుమానంతో దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలుపుతున్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే పితాని

అట్టహాసంగా ఇలపర్రు సొసైటీ ప్రమాణ స్వీకారం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలంలోని ఇలపర్రు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ ముఖ్య అతిథిగా హాజరై కొత్త పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కేతా సత్యనారాయణ (సత్తిబాబు) అధ్యక్షుడిగా, చేకూరి నరసింహారాజు, నల్లి త్రిమూర్తులు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సొసైటీ ద్వారా నూతన పాలకవర్గం రైతులకు మెరుగైన సేవలు అందించాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కేతా సత్యనారాయణ (సత్తిబాబు) మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. సొసైటీ ద్వారా ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు సమయానికి అందేలా కృషి చేస్తాం. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు వినిపించి పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తాం. ఎవరైనా రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో ముందుకు సాగుతాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ మండల,గ్రామ అధ్యక్షులు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొని కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు.

## బాలికను మోసగించిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర లోని పూణేకు చెందిన మైనర్ బాలిక ఏలూరు రూరల్ మండలంలోని లంక గ్రామంలో అమ్మమ్మ ఇంటి దగ్గర ఉందేది. ఇక్కడ పరిచయం ఐన వ్యక్తి తిరిగి పూణేలో ప్రత్యక్షమయ్యాడు. మాయమాటలు చెప్పి ఆమెను గర్భవతిని చేశాడు. నాలుగు రోజుల క్రితం లంక గ్రామానికి చేరుకున్న బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించగా 9నెలల గర్భవతి అని వైద్యులు తెలిపారు.ఎస్సై నాగబాబు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడు కోసం గాలిస్తున్నారు.

## జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదు

– యూరియా సమస్య లేదు : జేసి రాహుల్ కుమార్ రెడ్డి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడా కూడా ఎరువుల కొరత లేదని, ముఖ్యంగా యూరియా కొరత లేదని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని జుత్తిగ పి.ఏ.సి.ఎస్.లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దని అక్కడి రైతులకు సూచించారు.అలాగే ఎరువులు పురుగు మందులు అమ్మేటటువంటి డీలర్లు ఎంఆర్‌పికి మించి ఏ విధమైన ఎరువులు అమ్మకాలు చేయకూడదని ఎరువుల డీలర్లను ఆదేశించారు.ఎక్కడా కూడా ఎమ్మార్పీకు మించి గాని అలాగే ఎరువుల కొరతను కృత్రిమంగా సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడి రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్ గురించి ఆయన రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ – పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని అందరి రైతుల వివరాలను ఈ పంట నందు నమోదు చేసి ఏ విధమైనటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సబ్ కలెక్టరు డి .రాజు మారుటేరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం వి రమేష్,మండల వ్యవసాయ అధికారులు వై రాఘవేంద్రరావు బి దేవి స్వరూప, మండల తాసిల్దార్ వై రవికుమార్, సొసైటీ చైర్ పర్సన్ వీరవల్లి, సొసైటీ రిజిస్ట్రార్ ముజీబుర్ రెహమాన్, గ్రామ రైతు నాయకులు,గ్రామ రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# 9న యూరియా కొరతపై రైతు పోరు

**– వైఎస్ఆర్సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు 'వాసిరెడ్డి '**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరతపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతు పోరు నిర్వహిస్తున్నామని వైఎస్సార్సీపీ రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధుసూధనరావు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సుభీక్షంగా ఉండేవాడన్నారు.కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలుగా అవస్థలు పడుతున్నాడని తెలిపారు. విత్తు నుంచి పంట అమ్మకం వరకు రైతుకు అన్నీ కష్టాలే అని పేర్కొన్నారు. నాటి వైఎస్ పాలన స్వర్ణయుగం అయితే నేటి కూటమి చంద్రబాబు పాలన రైతులకు కన్నీటి యుగంలా మారిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ధాన్యం పంటను తగ్గించాలని చంద్రబాబు వ్యాఖ్యానించడం సిగ్గుచేటైన విషయం అన్నారు. యూరియాను అందించలేక యూరియా వాడితే క్యాన్సర్ వస్తుందని,తగ్గించేయండి అని చేతకాని మాటలు చంద్రబాబు చెబుతున్నారని దుయ్యబట్టారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకుని, పంటకు అవసరమైన యూరియాను రైతుకు సరిపడా అందించాలని, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న ఆర్బీకేలను పునరుద్ధరించాలని, రైతులకు సరైన ధరలకు మెన్యూర్స్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఈనెల 9వ తేదీన వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద రైతు పోరు నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు వాసిరెడ్డి మధు పిలుపు నిచ్చారు.

## కైకలూరులో దళిత యువకులపై దాడి దారుణం

**– ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించిన సిపిఎం బృందం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వినాయక నిమజ్జనం సంద ర్భంగా కైకలూరులో ఆదిపత్య కులానికి, జనసేన పార్టీకి చెందిన కొంతమంది కత్తులు,రాడ్లతో దళిత యువకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడాన్ని సిపి ఎం జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న దళిత యువకులను సిపిఎం నాయకులు బృందం పరామర్శించింది. దాడికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న జనసేన అధినాయకత్వం సామాజిక న్యాయం కోసం గొప్పగా మాట్లాడుతారని ఆచరణలో దళితులపై దాడులు జరుగుతున్నా నోరు మెదపరని విమర్శించారు. పథకం ప్రకారమే కైకలూరులో దళిత యువకులపై ఆధిపత్య కులానికి చెందిన వారు దాడి చేశారని చెప్పారు. దళిత యువకులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం దళిత యువకులకు పరిహారం అందించాలని, దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. బాధిత దళితులకు సిపిఎం అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు పిల్లి రామకృష్ణ,నగర కార్యదర్శి పంపను రవికుమార్,నాయకులు జె.గోపి,చక్రాల అమర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం : అభినందించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహెూత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫోటోగ్రాఫర్ల సేవలు సమాజానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఆనందకరమైన క్షణాన్ని జ్ఞాపకంగా నిలుపుతూ అందరికీమధురమైనగుర్తులు అందించడంలో వారి పాత్ర విశిష్టమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పదాధి కారులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలందించాలి

**– ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి,రోగులతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మీపట్ల మర్యాదగా వ్యవహరిస్తున్నారా, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా, రక్త పరీక్షలు ఇక్కడే చేస్తున్నారా అని పలు ప్రశ్నలు వేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న వారు ఆసుపత్రి సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్యులను అభినందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి పేద, మధ్యతరగతి వర్గాలు ప్రజలు వైద్యానికి వస్తారని వారినీ మర్యాదతో పలకరించడంతోపాటు,మంచి సేవలు అందించాలని సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలలో అందుతున్న వైద్య సేవలలో మీ అందరి కృషి వలన రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నామని,ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగించేలా మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని తెలిపారు. ఆసుపత్రి సందర్శన సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్ గీతానంద్,ఆర్ ఎంఒ డాక్టర్ కే.ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుబ్బలక్ష్మి, డాక్టర్ పద్మ, తదితరులు ఉన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా క్షీరా రామలింగేశ్వర స్వామి మూసివేత



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ప్రసిద్ధి చెందిన పంచారామ క్షేత్రమైన పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం తలుపులను తాత్కాలికంగా మూసివేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసు ఆధ్వర్యంలో పురోహితులు శాస్త్రోక్తంగా పూజలు చేసి భక్తుల దైవ దర్శనాన్ని నిలిపివేశారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పలు దేశాలలో సంపూర్ణగ్రహణం సందర్భంగా ప్రజల క్షేమం కోరుకుంటూ అందరూ కూడా నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఆలయ పురోహితులు అనిల్ మాట్లాడుతూ ఇది రాహు గ్రస్త చంద్రగ్రహణం అని చంద్రుడు రాహువు కలయిక ద్వారా ఈ గ్రహణం ఏర్పడుతుందని గ్రహణ సమయంలో భక్తులంతా దైవచింతనతో మెలగాలని సూచించారు. గ్రహణం అనంతరం రేపు ఉదయం 7.30 నిమిషాలకు ఆలయంలో సంప్రోక్షణ జరిపి భక్తులకు తిరిగి దర్శనం కలిగజేస్తామని ఈ సందర్భంగా చెప్పారు.

## నాటు సారా తయారీ కేంద్రం పై పోలీసుల దాడి



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండలం, సీతానగరం గ్రామ శివారులోని కిన్నెరసాని వాగు ఒడ్డున నాటు సారా తయారీ కేంద్రం పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారా కాయ డానికి ఉపయోగిస్తున్న మూడు బట్టీలను ధ్వంసం చేశారు. అలాగే, సారా తయారీకి సిద్ధంగా ఉన్న 600 లీటర్ల బెల్లం ఊటను కూడా పోలీసులు ధ్వంసం చేశారు ఈ ఆపరేషన్లో 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిని అదుపులోకి తీసు కొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని ఈ అక్రమ సారా తయారీని అరికట్టడానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని,భవిష్యత్తులో కూడా ఇటువంటి దాడులు కొనసాగుతాయని కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి తెలియ జెశారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైనటు వంటి నాటు సారా తయారీ చేసిన లేదా అమ్మకాలు చేసినటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,నాటు సారా అమ్మకాలుగాని తయారీకి సంబంధించినటువంటి సమాచారం పోలీసువారికి లేదా డయల్ 112కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా తెలియచేశారు.

## వాసవి డైమండ్ క్లబ్ చే పాత్రికేయులకు సత్కారం



**పాలకొల్లు,మేజర్న్యూస్:** వాసవి మాతా ఆశీస్సులతో వాసవి క్లబ్ లు రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ల అంతర్జాతీయ ఉపాధ్యక్షులు మాటూరి నర్సింహమూర్తి చెప్పారు. పాలకొల్లు వాసవి డైమండ్ క్లబ్ వారోత్సవాలులో భాగంగా ఆదివారం గామాస్ కల్యాణ మండపంలో సీనియర్ జర్నలిస్టులకు సత్కారం చేసారు. నిత్యం వార్తా సేకరణలో ఎంతో కష్టపడి సాహసంతో వార్తలు ఇస్తారని చెప్పారు. పిటి వెంకటేశ్వరరావు, మండెల అప్పలరాజు,జి సత్యనారాయణ లను సత్కరించారు.అన్ని సెక్షన్ల లో తయారైన పేపర్ తెల్లవారుజామున పాఠకులకు ఇచ్చే ఇరువురు పేపర్ బోయ్లను సత్కరించారు.ఇంకా క్లబ్ అధ్యక్షులు ఆరిశెట్టి రాంజీ, కార్యదర్శి గాదె సాయి,గాదె గుప్తా,మాటూరి వాసుదేవ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి విద్యారంగ, ఆర్థిక సమస్యలపై రణభేరి





**– యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పిలుపు**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** విద్యారంగ, ఆర్థిక సమస్యలపై ఈ నెల15 నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాలలో జరుగుతున్న రణభేరి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని పేద బలహీన వర్గాల పిల్లలకు పాఠశాలలను దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రభుత్వం ఉపాధ్యాయులను గౌరవించి అదే తమ ఘనకార్యంగా చెప్పుకుంటున్నాయని విమర్శించారు. సమావేశం ప్రారంభ సూచికంగా ఎన్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని,పూర్వపు రాష్ట్ర కార్యదర్శి సరిపల్లి జయప్రభ ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని, పూర్వపు జిల్లా గౌరవాధ్యక్షులు మారెళ్ళ మార్కండేయులు యుటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు కౌన్సిల్ సమావేశానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి ఎస్ విజయ రామరాజు అధ్యక్షత వహించారు జిల్లా సహాధ్యక్షుడు ఫారం రాజశేఖర్ సమావేశానికి ఆహ్వానం పలికారు గౌరవాధ్యక్షులు చెల్లుబోయిన పట్టాభిరామయ్య సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవి రామభద్రం కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. కోశాధికారి పోలిశెట్టి క్రాంతి కుమార్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ మండలాలు పట్టణాల శాఖల నుండి హాజరైన యుటిఎఫ్ ప్రతినిధులు నివేదికలపై చర్చించి ఆమోదించారు. సమావేశంలో యుటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరజీవి వలవల శ్రీరామమూర్తి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు పి శివప్రసాద్ ఎస్ రతనరాజు డి జే కుమార్ పి కృష్ణకుమారి డి పద్మావతి కే బ్రహ్మయ్య సిహెచ్ కుమార్ బాబ్జి ఎం.శ్రీనివాబి కే శ్రీ రామకృష్ణ ప్రసాద్ కే ఎస్ సి హెచ్ సాయిరాం డి ఏసుబాబు జి లక్ష్మీనారాయణ రాష్ట్ర కౌన్సిలర్లు జీవివి రామానుజరావు ఎంవి రాజశేఖర్ కేత వెంకటేశ్వర రావు బీజేవీడి రాజ్యలక్ష్మి పిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కండరాల బలహీనత దినోత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు జే అండ్ జే కరుణోదయ విబిన్న ప్రతిభావంతుల విద్యాలయం నందు ప్రపంచ కండరాల బలహీనత (మస్కులర్ డిస్ట్రోఫీ) దినోత్సవం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ మన శరీరంలో కండరాలు సరిగ్గా పనిచేయడానికి 'డిస్ట్రోఫిన్' అనే ఒక ప్రోటీన్ అవసరం.

ఈ ప్రోటీన్ కండరాల కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది,కాని డ్యుచెన్ కండరాల బలహీనత వ్యాధి ఉన్నవారిలో,జన్యువులో లోపం కారణంగా ఈ డిస్ట్రోఫిన్ ప్రోటీన్ సరిగ్గా ఉత్పత్తి కాదు లేదా అసలు ఉత్పత్తి కాదు. దీనివల్ల కండరాల కణాలు దెబ్బతిని,క్రమంగా బలహీనపడతాయి.

ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా చిన్నతనంలోనే, సుమారు 2 నుండి 5 సంవత్సరాల వయస్సులో కనిపిస్తాయన్నారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ'ప్రస్తుతానికి ఈ వ్యాధికి పూర్తి నివారణ లేదు.కానీ కొత్త చికిత్సలు, ఫిజియోథెరపీ,స్టెరాయిడ్ మందులు,ఇతర సహాయక పద్ధతుల ద్వారా లక్షణాలను తగ్గించి, జీవిత కాలాన్నిపెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ చికిత్సలు రోగి జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి అని తెలిపారు.

# కవి,రచయిత యన్.కే.నాగేశ్వరరావుకు గుఱ్ఱం జాషువా అవార్డు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** తెలుగు సాహిత్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్.కే. నాగేశ్వర రావుకు గుఱ్ఱం జాషువా శతజయంతి అవార్డు లభించినట్లు ఆయన తెలియజేశారు.ఆదివారం భీమవరం మెయిన్ గ్రంథాలయం వేదికగా రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉషోదయ ఫౌండేషన్ నిర్వహించిన గుఱ్ఱం జాషువా శతజయంతి వేడుకల్లో ఈ అవార్డును సంస్థ ప్రతినిధులు యు.వి.రత్నం,డాక్టర్ ధనాని ఉషారాణి కలిసి ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు, విద్యా రంగ ప్రముఖులు ఆయనను అభినందించారు.

# సిఐటియు నగర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శిగా కనకారావు,ఇస్సాక్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఏలూరు నగర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వైఎస్ కనకారావు మంచెల్ల ఇస్సాక్ ఎన్నికయ్యారు. సిఐటియు 16వ నగర మహాసభలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్విడి ప్రసాద్ వివరాలను పత్రికలకు విడుదల చేశారు.రాబోయే మూడేళ్ల కాలపరిమితికి నూతనకమిటీ ఎన్నికయిందన్నారు. కోశాధికారిగా వివిఎన్ ప్రసాద్నగర ఉపాధ్యక్షులుగా జె గోపి పి రవికుమార్ రజని సహాయ కార్యదర్శులుగా ఎర్ర రాంబాబు రాంబాబు షేక్ షమీమా సిహెచ్ అమర్ కుమార్, లోకేశ్వరి నగర కమిటీ సభ్యులుగా మరో 15 మంది ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ఇసాక్ మాట్లాడుతూ నగర పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కనీస వేతనాలు అమలు కోసం పెరిగిన ధరల కనుగుణంగా వేతన ఒప్పందాలు కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సత్కారం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** సేవే ప్రధానంగా నిర్వహించే వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు గౌరవ సత్కారం జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా వాసవి క్లబ్ తాడేపల్లిగూడెం వారు స్థానిక వాసవి ఆడిటోరియం నందు సుమారు 25 మంది పాత్రికేయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్ కార్యదర్శి మండా పవన్, కోశాధికారి శ్రీధర్ గుప్తా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సుబ్రహ్మణ్యం,వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లేపర రాము, కార్యదర్శి నున్న సుందరం,కోశాధికారి భోగవల్లి రమేష్, వాసవి క్లబ్ పూర్వాధ్యక్షులు సన్నిధి సూర్యనారాయణ మూర్తి, మండా బ్రహ్మాజీ, పలవర్తి రాంపండు, సమయవంతుల వైకుంఠం వాసవి క్లబ్ డైరెక్టర్స్ పెనుగొండ శ్రీనివాస్,ఆలపాటి చిన్న, పులవర్తి మల్లికార్జున రావు హాజరైనారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పాత్రికేయులు చేస్తున్న సేవకు తగ్గ ప్రతిఫలం అందకపోవడం దురదృష్టకరమని, సమాజంలో జరిగే మంచి చెడులను అందరికీ తెలియజేసే వారిదిగా ఉన్న పాత్రికేయులకు గౌరవ సత్కారం చేయడం ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పలువురు మాట్లాడారు.

# సీతంపేట వద్ద రైలు ప్రమాదం : గుర్తు తెలియని వ్యక్తి మృతి



దెందులూరు,మేజర్ న్యూస్: దెందులూరు రైల్వే స్టేషన్ సమీపంలోని సీతంపేట వద్ద రైలు ప్రమాదంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శరీరం మొత్తం ముక్కలు కావడంతో అతన్ని గుర్తించలేని పరిస్థితిలో రైల్వే పోలీసులు ఉన్నారు. అతను ధరించిన ఎర్రచొక్కా మాత్రమే గుర్తుగా ఉంది. అతని సెల్ఫోన్ కూడా ప్రమాదంలో ముక్కలైపోయింది. వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఘటనప రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం స్థానిక ఎంపీడీవో మీటింగ్ హాల్ లో శనివారం రాత్రి ఎంఈఓ ఆలూరి రవి ప్రకాష్,ఎంఈఓ వి అరుణ్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెన్మత్స శ్రీనివాసరాజు,ఎంపీడీవో వి.శ్రీలత ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన తేరా ప్రసాద్,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన డి ఎస్ ప్రకాష్ రావుకు ఘనంగా సత్కరించారు. వీరితో పాటు 9 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను దృశ్యాలువా దండలతో, మెమొంటోలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరు రాంబాబు,బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వరరావు,ఎస్టిఎ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జిజెఎ స్టీవెన్, ఏపిటిఎఫ్ 1938 జి మోహన్రావు,ఎపిటిఎఫ్ పాల్గొన్నారు.

# అరాచక శక్తులను పెంచి పోషిస్తున్న వారి పాపం పండింది





**– వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు**

**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,దూలం నాగేశ్వం రావు కైకలూరు పంచాయతీ పరిధి లోని దానగూడెం సందర్శించి ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు బాదకరమని ఇటువంటి సంఘ టనలు ఈ మధ్య కాలంలో తరచు జగుతున్నాయని, ఇటు వంటి దుష్ట సంప్రదాయాలను అణచివేసి నియోజకవర్గంలోశాంతియుత వాతావరణం నెలకొల్పని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. నిందితులను సత్వరమే శిక్షించి బాధితులకూ న్యాయం చేయలని కోరారు.గత సంవత్సరంనర కాలంగా అల్లరి మూకలు,అరాచక శక్తులను పెంచి పోషిస్తున్న వారి పాపం పండిందని,ఎన్నో సంవత్సరాలుగా అన్నదమ్ములుగా కలిసి జీవిస్తూ చేదోడువాదోడుగా ఉంటున్న వారి మధ్య కొందరు అల్లరి మూకలు చేసిన దాడిని కులలకు మతాలకు రాజకీయలకు అంటకట్టడం సరికాదని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి మొట్రూ ఏసుబాబు మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు బేతపూడి ఏశావు రాజు,నాగదాసి థామస్, ఉచ్చుల చిన్న రాజు,సాదు కొండయ్య,దాసి ఏసుబాబు,సోమల శ్యాంసుందర్,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో సదుపాయాల కల్పనకు కృషి

**రూ.25 లక్షలతో ఎస్సీ బాలికల వసతి గృహం అభివృద్ధి పనులకు శంకుస్థాపన**




**తణుకు, మేజర్ న్యూస్ :** వసతి గృహాల్లో విద్యార్థుల సదుపాయాలం మెరుగుపరిచి, కనీస సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు 13వ వార్డులో ఎస్సీ సంక్షేమ వసతి గృహం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆదివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎందుకు సంబంధించి తణుకు ఆంధ్ర షుగర్స్ యాజమాన్యం సిఎస్ఆర్ నిధులు రూ. 25 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ నిధులతో మరమ్మతులు,డైనింగ్ హాలు నిర్మాణం ప్రారంభించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వర్షాలు కురిసినప్పుడు కింద నుంచి నీరు రావడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీంతోపాటు డైనింగ్ హాల్ గుర్తిస్తాయిలో శిథిలావస్థకు చేరిన దశలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవతో నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ నాగరాణి తనవంతు సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు చించినాడలో

## ఆర్ఎస్ స్మారక ఉచిత మెగా వైద్య శిబిరం

**యలమంచిలి,మేజర్న్యూస్:** మండలంలోని చించినా డలోని అమరవీరులస్మారక స్థూపం వద్ద సోమవారం మాజీ శాసనసభ్యులు రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్.ఎస్ )స్మారక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు ఒక ప్రకటనలు తెలిపారు. బీపీ,షుగర్ పరీక్షలునిర్వహించి ఉచితంగా మందులు అందజేయున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలంతా పాల్గొని ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది ఆయన కోరారు.

# నేడు మంత్రులు నాదెండ్ల, పార్ధసారధి రాక

**ఏలూరు,మేజర్న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 8వ తేదీ ఏలూరు రానున్నారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు కలెక్టరేట్లో ఎరువుల సరఫరా పై అధికారులతో సమీక్షించనున్నారు.

సమావేశంలో గృహనిర్మాణశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, శాసనసభ్యులు పాల్గొననున్నారు.

# వ్యవసాయ అధికారుల సూచనల మేరకే యూరియా వినియోగం





**– ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపండి : జిల్లా కలెక్టర్**

**కాళ్ల,మేజర్ న్యూస్ :** కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో విశాల సహకార సొసైటీ బ్యాంక్ నందు ఆదివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా వినియోగంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనల మేరకు ఎరువులను ఉపయోగించాలని అన్నారు అధికంగా వాడుట వలన ఏటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు.ఎరువులు ఎక్కువగా ఉపయోగించడం వలన ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలు తప్ప ఫలితాలు ఉండవని రైతులు గమనించాలని అన్నారు.ఎరువులు వినియోగాన్ని క్రమంగా తగ్గించి తద్వారా దిగుబడులు పెంచుకునే విధానాల మీద సరైన అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఎక్కడైనా యూరియా అధిక ధరలకు అమ్మిన, అక్రమాలకు పాల్పడిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ, బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, ఏ డి ఏ కె.జీవన్ ప్రతాప్,తాహసిల్దార్ సుందర్ సింగ్, ఎం ఏ ఓ పి.రమేష్ నాయుడు, డిఎల్ఓ సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, కార్యదర్శి జంపన సాయి గీత, స్థానిక దంతులూరి శ్రీనివాస రాజు, బ్యాంకు డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా అన్నదానం





**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక 28వ డివిజన్ బీడీ కాలనీ నందు వినాయక చవితి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు, కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్, కమిటీ సభ్యులు ప్రభాకర్, జోజీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

**ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :**రైతు సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతులను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓటమి నాయకులు ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. ఐదేళ్లపాటు మొద్దు నిద్రపోయిన జగన్మోహన్ రెడ్డి, స్థానికంగా మంత్రిగా పనిచేసిన కారుమూరి రైతుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. నవరత్నాలు పేరు చెప్పి నవ మోసాలు చేసిన వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచేసారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ పేరుతో రూ. 20 ఇస్తామన్న హామీను నిలబెట్టుకున్నామని అన్నారు. యూరియా%శ్రీ% కొరత అంటూ మొసలి కన్నీరు కారుస్తున్న కారుమూరికి తణుకు నియోజకవర్గంలో ఎక్కడ కొరత ఏర్పడిందో చెప్పాలని కోరారు. ఇటీవల రబీకు సంబంధించి 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి ఒక నెల ఆలస్యంగా అయినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో ఆరు నెలలకు కూడా రైతులకు డబ్బులు జమ కాలేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి బకాయిలు ఉంచిన రూ.1600 కోట్లు రైతులకు చెల్లించామన్నారు. వైసీపీలో ఉన్న రైతులతో మాట్లాడితే వాస్తవాలు తెలుస్తాయని హితవు పలికారు. రైతుల గురించి వ్యవసాయం గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి కారుమూరికి అర్హత లేదని అన్నారు. రైతు పోరుబాట పేరుతో వైసిపి దగా కోరు బాట నిర్వహిస్తోందని ఎమ్మెల్యే రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంతవరకు

## 76 వేల 177 మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ

**– ప్రస్తుతం అందుబాటులో**

**2 వేల 400 మెట్రిక్ టన్నులు యూరియా**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు ఇప్పటివరకు 76 వేల 177 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఈ నెల 10,13వ తేదీలలో మరో వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదన్నారు.ప్రస్తుతం జిల్లాలో 2 వేల 400 మెట్రిక్ టన్నుల యూరియా,2 వేల 982 మెట్రిక్ టన్నుల డిఎపి , 4 వేల 612 మెట్రిక్ టన్నుల ఎంఓపి ,13 వేల 320 మెట్రిక్ టన్నుల ఎన్పి కె,5 వేల 715 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.టి.,మొత్తం కలిపి 29వేల029 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువులు కొరత లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎప్పటికప్పుడు మార్కెఫెడ్, వ్యవసాయ, సహకార శాఖాధికారులను అప్రమత్తం చేయడంతో జిల్లాలో ఎరువులు పంపిణీలో ఎటువంటి సమస్యలులేకుండా రైతులకు సజావుగా ఎరువులు అందిస్తున్నామన్నారు.

# అరాచక అల్లర్లకు కారకులైన వారిపై కఠిన చర్యలు





– శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ వెల్లడి

**కైకలూరు,మేజర్ న్యూస్,** గత రెండు రోజులుగా కైకలూరులో భయానక వాతావరణం చోటు చేసుకుంది. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని ఉత్కంఠ నెలకొంది. విచక్షణారహితంగా ఎస్సి యువకులపై దాడి చెయ్యటం దారుణమని పలువురు పేర్కొన్నారు. శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ తక్షణమే స్పందించి పోలీసుల అధికారులతో చట్టపరంగా నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారు.బాధిత కుటుంబసభ్యులతోఫోన్‌లో పరామర్శిం చారు. ఈ సంఘటన నాకు చాలా బాధ కలిగించింది అని ఇటువంటి విపరీతమైన సంఘటనలు పునరావృతం కాకూడదని కామినేని పేర్కొన్నారు. ఒక ప్రకటన ద్వారా కామినేని మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కామినేని సతీమణి ఐసియులో ఉన్న కారణంగా తప్పని పరిస్థితిలో హైదరాబాదులో ఉండవలసి వచ్చిందని అన్నారు. హైదరాబాదులో ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటూ అరాచకాలకు, అల్లర్లకు కారకులైన వారిని కఠినంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగంతో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నానని అన్నారు. ఆయన సతీమణి హాస్పిటల్ నందు ఉన్న సరే నేను వచ్చి పరిస్థితులను చక్కదిద్ది. బాధితులకు న్యాయం జరిగే వరకు సహకరిస్తానని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కైకలూరు నియోజకవర్గం ఎలాంటి అల్లర్లు గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గమని గత పాలన (2014 ,19) కాలంలో నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా శాంతియుతంగా పాలన అందించే నని ఇక్కడ ప్రజలందరికీ తెలుసునా అని తెలిపారు. అనంతరం (2019, 24) మధ్యలో గత పాలకులు రౌడీలను ఎలా పెంచి పోషించారో అందరికీ తెలుసునని ప్రజలకు నేను ఇచ్చే హామీ ఒకటేనని ఈ దురదృష్టకరమైన సంఘటనలో నా సొంత కొడుకులు ఉన్న నేను సహించేది లేదని వారిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.బాధితులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,ఒగిరాల శ్రీకాంత్,దళిత నాయకులు వాసిపల్లి రమేష్,గడిదేశి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలోని కలపాలని కోరుతూ స్థానిక అమరభవన్‌లో కోర్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్కు,ఏలూరులో కలెక్టర్‌కు ,మంత్రి వర్గ త్రిసభ్య కమిటీ మెంబర్ నాదెండ్ల మనోహర్ కు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సాధన సమితి ( జేఏసీ ) నూజివీడు సాధన సమితి గౌరవ అధ్యక్షులు చలసాని వెంకట రామారావు,సాధన సమితి జేఏసీ అధ్యక్షులు మరీదు శివరామకృష్ణ,సాధన సమితి ట్రెజరర్ చాట్ల పుల్లారావు, సాధన సమితి నాయకులు ,ఎం సునీల్ కుమార్, ఎర్రం శెట్టి రాము ఉమామహేశ్వరరావు, ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో 144 సెక్షన్




**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక కైకలూరు గ్రామంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా తలెత్తిన ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సెక్షన్ 144 సి ఆర్.పి.సి./ 163 బి ఎన్.ఎస్.ఎస్ విధించారు.ఈ సెక్షన్ ప్రకారం, కైకలూరు గ్రామంలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం, సమావేశాలు, ర్యాలీలు లేదా నిరసనలు నిర్వహించడం నిషేధం. ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఎలాంటి అసత్య వార్తలు లేదా పుకార్లు (రూమర్లు) సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఈ ఆదేశాలను పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కైకలూరు టౌన్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్ట చర్యలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి.రాజబాబు అధికారులను ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఏలూరులోని పలు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలను ఆదివారం రాజబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని,అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని,త్రాగునీరు వంటివి అందించాలన్నారు.ఈ పరీక్షలు ఆఫ్‌లైన్,ఓ.ఎం.ఆర్ విధానంలో ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లలో జరుగుతాయన్నారు. జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7078 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం సెషన్‌లో జరిగే పరీక్షలకు 6128 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 6128 అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారని,1017 మంది పరీక్షలకు హాజరు కాలేదన్నారు.ఏలూరు నరసింహ రావుపేటలోని శ్రీ చైతన్య కళాశాలలు, సి.ఆర్.రెడ్డి పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు, సత్రంపాడులోని జిల్లాపరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను, ఆయా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను రాజబాబు పరిశీలించారు. కార్యదర్శి వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## 9న రైతన్నకు బాసటగా వైఎస్ఆర్సిపి అన్నదాత పోరు

– మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈనెల 9వ తేదీన రైతన్నకు బాసటగా వైఎస్ఆర్సిపి లో భాగంగా అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని కూటమి నేతలు రైతులకు అన్యాయం చేస్తున్నారని, సబ్సిడీలు ఇవ్వడం లేదని, భీమా పథకాలు వర్తించే విధంగా వ్యవహరించడం లేదని,రైతుల పడుతున్న కష్టాలపై అన్నదాత పోరులో ప్రశ్నిస్తామని కొట్టు సత్యనారాయణ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజు, ముప్పిడి సంపత్, చెన్నె జనార్ధన రావు,కర్రీ భాస్కర్ రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వనితా క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సత్కారం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల ప్రకారంగా మన వాసవి వనిత క్లబ్ తాడేపల్లిగూడెం వారు జర్నలిస్టు దే రోజున సీనియర్ పాత్రికేయులు పెనుగొండ శ్రీనివాస్, గజపతి ప్రసాద్, ఆర్ టి వి కమల కి చిరు సత్కారం చేయడం జరిగినది. ఇందులో వనిత క్లబ్ అధ్యక్షురాలు చొప్పెర్ల రుక్మిణి,ఆర్ సి ఆలపాటి అచ్యుత లక్ష్మి, పూర్వాధ్యక్షురాలు నున్న శ్రీ నాగలక్ష్మి, సహాయక కార్యదర్శి కొండూరి పద్మలత, ఆలపాటి ఆశా చాందిని పాల్గొన్నారు. ఫోర్త్ పిల్లర్‌గా చెప్పబడే పాత్రికేయులు చేస్తున్న సేవలను రుక్మిణి కొనియాడారు. సమాజంలో జరిగే అన్ని విషయాలను పదిమందికి తెలిసే విధంగా విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు సేవలను కొనియాడారు.

## హిందూ సమాజ నిర్మాణం కోసం ఆర్ఎస్ఎస్ కృషి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతి సమృద్ధి కోసం సమరసతతో కూడిన సంఘటిత హిందూ సమాజ నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) కృషి చేస్తున్నదని జంగారెడ్డిగూడెం ఖండ ఆర్ఎస్ఎస్ కార్యవాహ ఎన్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం జీలుగుమిల్లి మండల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయం నందు జరిగిన సమావేశంలో అతిధిగా పాల్గొని మాట్లాడినారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శీలవంతమైన సమర్ధవంతమైన దేశంగా భారతదేశాన్ని పరమ వైభవ్ స్థితికి తీసుకెళ్లడానికి, అవగాహన కలిగించడానికి రాబోయే రోజుల్లో విస్తరణ హిందూ సమ్మేళనాలు సత్సంగల్ ద్వారా హిందువుల్లో చైతన్యానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ వేదుల జనార్ధన రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువులేటి కృష్ణమోహన్, చాట్రాతి ప్రసాద్, పీవీ సుబ్బారెడ్డి, గుర్ల రాంబాబు, రేపాక గోపాలం, బొంతు రామకృష్ణ, కక్కిరాల అప్పారావు, మేకల శ్రీను, గద్దం రామకృష్ణ, టీ సర్వేశ్వరరావు, దుర్గారావు, క క్కిరాల మురళి, మంచినీళ్ళ శ్రీనివాసు, కోలా లక్ష్మణ్, కే మోహన్ రావు, కోరుకొండ రామ కృష్ణ, కొడవటి సత్యనారాయణ, గద్దం పెదకాపు, కంపాటి రాంచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.